MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 22-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# లోపల డొల్ల... నాణ్యత కల్ల..!

## మూడేళ్లకే బయటపడ్డ పాలకవీడు కస్తూరిబా విద్యాలయ భవన నాణ్యతలోపం




- రూ.3.50 లక్షలతో నిర్మించిన భవనం మూడు సంవత్సరాలలోనే పెచ్చులు...
- నాసిరకం సిమెంట్, ఇసుకతో నిర్మించడంతో ప్రమాదంలో పాఠశాల..
- ఎప్పుడు పెచ్చులు ఊడిపడతాయో అన్న భయంతో విద్యార్థులు..
- అధికారులు ముడుపులు తీసుకొని నాసిరకంగా నిర్మించారని ఆరోపిస్తున్న మండల ప్రజలు...
- భవన నిర్మాణ నాణ్యతపై ప్రజల సందేహం...
- ఉన్నతాధికారులు సందర్శించాలని ప్రజల అభ్యర్థన
- నాణ్యత లోపంగా నిర్మించిన భవనం పది కాలాలు ఉంటేనా అంటూ ప్రజల అనుమానం

పెచ్చులు ఊడిపడుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ భవనం

“ ఏదైనా పక్కా భవనం పదికాలాల పాటు పటిష్ఠంగా ఉండేలా నిర్మిస్తారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తారు. ప్రభుత్వ భవన నిర్మాణ పనుల్లో దీన్ని అనుసరించాలి.కానీ అధికారులు పట్టించుకోలేదనడానికి పాలకవీడు మండల కేంద్రంలో లో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని చూస్తే డొల్లతనం తెలుస్తుంది.ప్రభుత్వం విద్యార్థుల కోసం సొంత పాఠశాల భవనం నిర్మించి, అన్ని సౌకర్యాలు కల్పించాలని ఉచితంగా ఉన్నత విద్య కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తుంది. ప్రభుత్వ భవనం పది కాలాలపాటు మన్నికగా ఉండాల్సిన నిర్మాణాలు మూణ్ణాళ్ల ముచ్చటగా ఎగిలిపోతున్నాయి.అధికారుల పర్యవేక్షణ లోపం, గుత్తేదారుల ఇష్టారాజ్యం వెరసి నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం వలన మూణ్ణాళ్ల లోనే భవనాలు పగుళ్ళు ఏర్పడుతున్నాయి.

క్రైమ్ మిర్రర్ , పాలకవీడు

2లో




# నన్ను పట్టుకోలేరు..

### పోలీసులకు రౌడీ షీటర్ సూరి హత్య కేసు నిందితుడి ఛాలెంజ్

హైదరాబాద్ మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ నందనవనం సూరి దారుణ హత్యకు గురయ్యాడని తెలిసిందే. పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లుగా అనుమానిస్తున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా హత్య అనంతరం ఇన్‌స్టాగ్రామ్‌లో లైవ్ పెట్టి, పోలీసులు తనను పట్టుకోలేరని నిందితుడు అఫ్రోజ్ ఛాలెంజ్ విసిరాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. హైదరాబాద్ పోలీసుల ఎలాంటి యాక్షన్ తీసుకుంటారనేది తెలియాల్సి ఉంది. పోలీసుల కథనం ప్రకారం.. మృతుడు నందనవం సూరిపై గతంలో వరంగల్, హైదరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలో పలు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. తన మొదటి భార్య, బావమరిది సల్మాన్ హత్య కేసుల్లో అతడు నిందితుడిగా ఉన్నాడు. అతనిపై నగర బహిష్కరణ కూడా ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా తన రెండో భార్య తమ్ముడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనేందుకు సూరి నందనవనం వెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న సల్మాన్ సోదరుడు అఫ్రోజ్ అక్కడకు చేరుకుని ముందుగా సూరి కళ్లలో పెప్పర్ స్ప్రే చల్లి, అనంతరం కత్తితో విచక్షణారహితంగా దాడి చేసినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన సూరిని స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.




# వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం అప్రమత్తం..!!

- ముందస్తు చర్యలతో ఎల్ నినోను ఎదుర్కోవాలి : మంత్రి
- ప్రత్యామ్నాయ పంటలు, తాగునీటి నిర్వహణ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి
- నీటి సంరక్షణే ప్రధాన లక్ష్యం
- అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

3లో

# లోపల డొల్ల...నాణ్యత కల్ల..

విద్య తోనే కుటుంబం, గ్రామం, పట్టణం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని భావించిన గత ప్రభుత్వం ప్రతి మండలానికి ప్రభుత్వ బాలికల రెసిడెన్సిల్ పాఠశాలలను నిర్మించాలని సదుద్దేశంతో మండలానికి ఒక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల నిర్మాణాలకు ఆదేశించింది విదితమే. మే 20, 2021 వ సంవత్సరంలో పాలక వీడు మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు అప్పటి హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి , జిల్లా,మండల ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. 3.50 కోట్ల రూపాయలు వెచ్చించి, దాదాపుగా రెండున్నర సంవత్సరాలు కట్టుబడి చేసి అక్టోబర్ 5,2023 న ప్రాంభోత్సవం చేశారు.



**నాన్యత లేని నిర్మాణం నాలుగేళ్ళైనా ఉండేనా?**

నాన్యత లేని నిర్మాణం నాలుగేళ్ళైనా ఉండేనా అన్న చందంగా నిర్మాణం జరిగి మూడేళ్ల కూడా కాలేదు బిల్డింగ్ ఎక్కడ చూసినా పగుళ్ళు, ఊడి పోయిన గోడ పెచ్చులు, కూలిపోతున్న గోడలు, రెండు అంతస్తుల పైన ఉన్న పిట్ట గోడ కూలి క్రింద పడింది.నాసిరకం మెటీరియల్ తో తక్కువ సిమెంట్, ఎక్కువ ఇసుకతో నిర్మాణం చేసిన విధానం కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది. గోడ పెచ్చులు ఊడిన దగ్గర రుద్దితే ఇసుక రాలు తున్నది అంటే ఎంత మేర నాసిరకం మెటీరియల్ వాడారో అర్థం అవుతోంది నిర్మాణానికి వాడాల్సిన నాణ్యత ప్రమాణాలు ఇసుక,సిమెంటు,ఇటుక పాటించకపోవడం, ఒకెత్తైతే పనులను ఎంతో మన్నికతో చేయించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారులు ఇచ్చే పర్సంటేజీలకు కక్కుర్తి పడుతూ నాణ్యతను గాలికొదిలేసారని, దీంతో లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు నాసిరకంగా సాగి నేడు పగుళ్ల చాటున దాగిన కస్తూర్బా పాఠశాల భవనంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి మాటున అవినీతి అంటూ జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ఎవ్వరు ప్రశ్నించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందందని పలువురు ఆరోపిస్తున్నారు.

**కాంట్రాక్టర్, ఇంజనీర్ పై చర్యలు తీసుకోవాలి: బిజెపి మండల అధ్యక్షులు రమావత్ నరి నాయక్**

పాఠశాల భవనం నిర్మించి మూడు సంవత్సరాలు కాలేదు అప్పుడే పెచ్చులు ఉడి పడుతున్నాయంటే పర్యవేక్షణ అధికారుల, పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా తెలుస్తుందని, నాసిరకం సిమెంట్ ఇసుక వాడటం వల్లే పెచ్చులు ఉడి పడుతున్నాయన్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధించిన ఇంజనీర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలనీ ,కాంట్రాక్టర్ నుండి బిల్లులు రికవరీ చేయాలన్నారు


నాసిరకం మెటీరియల్ తో నిర్మించిన ఈ నిర్మాణానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇంజనీర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్ లో మరెప్పుడు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ లోపం..**

అభివృద్ధి పనులను దగ్గరుండి ఎంతో మన్నిక తో చేయాల్సిన సంబంధించిన అధికారులు పాఠశాల భవనం చేపట్టిన పనుల వద్దకు చుట్టం చూపుగా వచ్చి పోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షలాది రూపాయల తో చేపట్టిన పనులకు గుత్తేదారులు ఇచ్చే పర్సంటేజీలకు కక్కుర్తి పడుతూ పనులను పర్యవేక్షించాల్సింది పోయి ఇటువైపు కన్నెత్తి చూడ లేదన్న విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.నిబంధనలు తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా ఆ పనులకు నాణ్యత లేకుండా కట్టిన కాంట్రాక్టర్ సహకరించిన అధికారులపై కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**కలెక్టర్ గారు ఒకసారి సందర్శించండి**

నిర్లక్ష్య దోరణిలో నాణ్యత లోపంగా పాలకీడు మండల కేంద్రంలో నిర్మించిన కస్తూర్బా బాలికల విద్యాలయం ను జిల్లా ఉన్నతాధికారులు సందర్శించి, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అంచనా వేసి తగు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.విద్యార్థులు, స్టాఫ్ అంతా కలిపి దాదాపుగా 350 మంది ఉంటున్న ఈ రెండు అంతస్తుల బిల్డింగ్ ను, కాంట్రాక్టర్ ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు నీళ్లు ఒదిలిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.







## అక్రమాలకు పాల్పడేవారిపై నిరంతర నిఘా : ఎస్ఐ సాంబమూర్తి

- పేకాటకు పాల్పడితే చట్టం తన పని తాను చేస్తుంది
- ఎలాంటి రాజీ లేకుండా కేసులు నమోదు
- ప్రజల సమాచారం పోలీసులకు ఎంతో కీలకం : ఎస్ఐ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కేశ్వరం గ్రామంలో చట్టవిరుద్ధంగా పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు మహాదేవపూర్ పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. మహాదేవపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాంబమూర్తి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది చేపట్టిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.2,100 నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన పల్లె రాజన్న (35), చకినాల శేఖర్ (24), లెల్ల వెంకటస్వామి (33), ఎమ్మడిశెట్టి రాజేందర్ (40) ఉన్నారు. వీరంతా గ్రామంలో పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై నిందితులపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు ఎస్ఐ సాంబమూర్తి వెల్లడించారు. ప్రజల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. అలాగే మండలంలోని గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడైనా పేకాట, జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ గేమింగ్ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు 8712658116 నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా నియామకమైన దయ్యాల కుమారస్వామిని సన్మానించిన బిజెపి నాయకులు

**ఆత్మకూరు(ఎం),జులై21/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామానికి చెందిన దయ్యాల కుమారస్వామి బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా కుమారస్వామినీ ఆత్మకూరు(ఎం),మోత్కూర్, మోటకొండూర్ మండలాలకు చెందిన భారతీయ జనతా పార్టీ మండల వివిధ శ్రేణుల నాయకులు శాలువాలు కప్పి,స్వీట్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల శేఖర్ రెడ్డి, మోటకొండూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యెల్లాంల శ్రీధర్ రెడ్డి, మోత్కూర్ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు బీమిడి తిరుమల్ రెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నాగం సత్తిరెడ్డి, గుజ్జ సతీష్ గుప్తా,బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన యువ శౌర్య సేన విద్యార్థులకు ఘన సన్మానం

**లక్ష్మారెడ్డిగూడ సర్పంచ్ దివ్య గోవర్ధన్ అభినందనలు**

**క్రైమ్ మిర్రర్,శంకర్‌పల్లి:** గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించి గ్రామానికి, ప్రాంతానికి కీర్తి తెచ్చిన యువ శౌర్య సేన విద్యార్థినులు చెరుకుపల్లి ప్రణతి, చెరుకుపల్లి కావ్యలను లక్ష్మారెడ్డిగూడ సర్పంచ్ దివ్య గోవర్ధన్ ఘనంగా సన్మానించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మెడల్‌తో పాటు శాలువా కప్పి విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య గోవర్ధన్ మాట్లాడుతూ, కరాటే అనేది కేవలం ఆత్మరక్షణ విద్య మాత్రమే కాకుండా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఏకాగ్రత, ధైర్యం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప విద్య అని అన్నారు. ముఖ్యంగా నేటి సమాజంలో మహిళలు, బాలికలు తమ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటే వంటి ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామానికి చెందిన చెరుకుపల్లి ప్రణతి, చెరుకుపల్లి కావ్య గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం ఎంతో గర్వకారణమని, వారి విజయం గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ లంటు యాదవ్ను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆయన శిక్షణలో మరెందరో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎనిమిదో వార్డు సభ్యుడు దెబ్బడి రవీందర్ మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే పిల్లలకు కరాటే శిక్షణ అందించడం వల్ల జ్ఞాపకశక్తి, శారీరక సమతుల్యత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. కార్యక్రమం ముగింపులో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి హరిప్రసాద్, గౌండ్ల శ్రీనివాస్, గౌండ్ల కాటమయ్య, గౌండ్ల ప్రశాంత్, మన్నన్‌పల్లి చంద్రయ్య, మన్నన్‌పల్లి శ్రీకాంత్, మన్నన్‌పల్లి అనిల్, జూలకంటి శివ, చెరుకుపల్లి నరేష్, చెరుకుపల్లి లక్ష్మయ్య, చెరుకుపల్లి ప్రశాంత్, చెరుకుపల్లి రమేష్, చెరుకుపల్లి పరమయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువ శౌర్య సేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా దయ్యాల కుమారస్వామి



**ఆత్మకూరు(ఎం),జూలై21/క్రైమ్ మిర్రర్:** భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా నాకు అవకాశం కల్పించిన యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుండ గణేష్ కి,బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లుకి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డికి, రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి,పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి.

# వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం అప్రమత్తం..!!



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార--పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుల అభిప్రాయాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని నియోజకవర్గాలు, మండలాల వారీగా సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. మంగళవారం హన్మకొండ ఐడీఓసీ కార్యాలయంలో ఎల్ నినో అత్యవసర కార్యాచరణ ప్రణాళికపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీ దేవసేన, జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాతావరణ శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం ఎల్ నినో ప్రభావం ఈ ఏడాది తీవ్రంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని, రైతులకు ఆదాయం వచ్చే పంటల సాగుకు ప్రోత్సాహం అందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఉమ్మడి జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రులు సమీక్షలు నిర్వహించి సమగ్ర నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు శ్రీ దేవసేనను నియమించినట్లు వెల్లడించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, భూగర్భ జలాల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర ఉపాధి కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లాల నుంచి వచ్చే నివేదికలను సమీక్షించి రాష్ట్రానికి అవసరమైన సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు.

**సమాచారం లేకుండా సమావేశానికి ఎందుకు వచ్చారు?**

సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ ప్రణాళికలకు సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించకపోవడంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సమగ్ర సమాచారం లేకుండా సమావేశానికి ఎందుకు వచ్చారు? మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదు? సిద్ధంగా లేకపోతే కార్యాలయంలోనే ఉండాల్సింది" అంటూ విద్యుత్ శాఖ సీఈపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎల్ నినో ప్రభావం ఏడాది పొడవునా ఉండే అవకాశం: దేవసేన**

ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీ దేవసేన మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం తాత్కాలికం కాదని, ఏడాది పొడవునా కొనసాగే అవకాశం ఉందన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ రూపొందించాలని, కురిసే ప్రతి వర్షపు నీటి బొట్టును సంరక్షించి భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎల్ నినో ప్రభావంపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువకులపై పోలీసులు జరిపిన లాఠీ చార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**భువనగిరి జూలై 21(క్రైమ్ మిర్రర్):** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ అవకతవకలపై నిన్న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువకులపై పోలీసులు జరిపిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధలు అన్నారు. నీట్ పేపర్ లీక్ తో పాటు దేశవ్యాప్తంగా పరీక్షల్లో జరుగుతున్న అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణం తమ పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ (ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో విద్యార్థులు, యువకులపై జరిగిన లాఠీ చార్జిని నిరసిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో " నిరసన " కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి డాక్టర్లుగా ఈ దేశంలోని ప్రజలకు సేవ చేయడానికి, వైద్యం అందించేందానికి తొలి మెట్టైనా నీటి పరీక్ష లక్షలాది మంది విద్యార్థులు రాస్తే బీజేపీ మోడీ ప్రభుత్వంలో పేపర్ లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వారి ప్రాణాలను తీస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా నీట్ పరీక్షల వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. వరుస పేపర్ లీకేజీలకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. మరోపక్క కేంద్ర ప్రభుత్వ అసమర్థతను వ్యతిరేకిస్తూ శాంతియుత ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు, యువకులపై అమానుషంగా లాఠీచార్జి చేసి, బాష్పవాయువు (టియర్ గ్యాస్) ప్రయోగించి గాయపరిచిన పోలీసు అధికారులపై, పోలీసుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి కోరారు. మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కుల కాలరాస్తు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాల్సింది పోయి పోలీసు బలగాలతో అణచివేయాలని చూడటం అప్రజాస్వామికమని విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన పోరాటానికి సిపిఐ(ఎం) ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, బొలగాని జయరాములు, రాగీర్ కిష్టయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రు అనీల్, సీపీఐ(ఎం) భువనగిరి పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య , నారాయణపురం మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల నర్సింహ, భువనగిరి మండల పార్టీ కమిటీ సభ్యులు మోటె ఎల్లయ్య, టౌన్ కమిటీ సభ్యులు వల్దాసు అంజయ్య, పార్టీ సభ్యులు వి. రాంబాబు, మాయ రాణి , గంధమల్ల బాలమణి, కొత్త లలిత, అంబటి లలిత, మన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.



# గౌస్‌నగర్, తుక్కాపూర్ గ్రామాల మధ్య ఉన్న నారగుట్టలపై ప్రతిపాదిత మైనింగ్ పనులను నిలిపివేయాలి

**ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలి**



**భువనగిరి, జూలై 21(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని గౌస్‌నగర్, తోక్కాపూర్ గ్రామాల మధ్య సర్వే నెం. 119 ఛ 139లోని సుమారు 50 ఎకరాల నారగుట్టలపై మైనింగ్ నిర్వహించేందుకు ఆర్కే స్టోన్ ఇండస్ట్రీస్ ప్రతిపాదనలు వెంటనే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కి మెమోరండం ఇచ్చినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గుట్టలు ప్రకృతి వారసత్వానికి, జీవవైవిధ్యానికి, భూగర్భ జలాల సంరక్షణకు, పక్షులు, జంతువుల ఆవాసాలకు ఎంతో కీలకమైనవనవని, ప్రతిపాదిత మైనింగ్ వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. రైతుల వ్యవసాయం, భూగర్భ జలాలు, ప్రజారోగ్యం, పరిసర గ్రామాల జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ఈ నెల 28వ తేదీన ప్రతిపాదించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణను తక్షణమే వాయిదా వేయాలని, పర్యావరణ ప్రభావ అంచనా ( ఈఐఏ ) నివేదికను పూర్తి స్థాయిలో తెలుగులో ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ప్రభావిత గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి, బహిరంగ చర్చలు నిర్వహించిన తర్వాత మాత్రమే తదుపరి నిర్ణయం తీసుకోవాలని, స్వతంత్ర నిపుణులతో మైనింగ్ వల్ల కలిగే పర్యావరణ, భూగర్భ జలాలు, జీవవైవిధ్యం, ప్రజారోగ్యంపై ప్రభావాన్ని తిరిగి అధ్యయనం చేయించాలని, ప్రజల అభ్యంతరాలు పూర్తిగా పరిశీలించే వరకు మైనింగ్ అనుమతులు సంబంధిత ప్రక్రియలను నిలిపివేయాలని, నారగుట్టలను జిల్లా ప్రకృతి వారసత్వ సంపదగా పరిరక్షించే చర్యలు చేపట్టాలని, ప్రజల భావాలను గౌరవించి, భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఇండియన్ ఎన్విరాన్‌మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్, పర్యావరణవేత్త శ్యామల నాగసేన రెడ్డి , తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘం ఎం. సత్యనారాయణ యాదవ్ డిమాండ్ చేశారు.

# బీవీఆర్ఐటీ కి ప్రతిష్ఠాత్మక మ్యాథ్‌వర్క్స్ క్రెడెన్షియలింగ్ అవార్డు

**జాతీయ స్థాయి గౌరవం, ఇంజనీరింగ్ విద్యలో విశిష్ట గుర్తింపు**

**ఏఐ ఆధారిత విద్యకు ప్రోత్సాహం**

**పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ**

**విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి గుర్తింపు**




**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 21:** ఇంజనీరింగ్ విద్యలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను సమర్థవంతంగా వినియోగిస్తూ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తున్న బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నర్సాపూర్ ప్రతిష్ఠాత్మక మ్యాథ్‌వర్క్స్ క్రెడెన్షియలింగ్ అవార్డు--2026 ను అందుకుంది. కళాశాలలో మ్యాట్‌ల్యాబ్/సిమ్యులింక్ సాఫ్ట్‌వేర్‌ను బోధన, పరిశోధన, విద్యార్థుల ప్రాజెక్టుల్లో సమర్థవంతంగా వినియోగిస్తున్నందుకు గుర్తింపుగా హైదరాబాద్‌లోని మ్యాథ్‌వర్క్స్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును శ్రీ విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, బీవీఆర్ఐటీ ప్రిన్సిపాల్ డా. సంజయ్ దుబే, ఈఈఈ విభాగాధిపతి డా. రాయుడు, ఈసీఈ విభాగాధిపతి డా. సంజీవ రెడ్డి, ఈఈఈ విభాగ ప్రొఫెసర్ డా. భూపాల్ స్వీకరించారు. ఈ సందర్భంగా మ్యాథ్‌వర్క్స్ ఎడ్యుకేషన్ టీమ్ టెక్నికల్ మేనేజర్ విజ్జు రవిచంద్రన్, ప్రిన్సిపల్ ఇంజనీర్ రమణ రెడ్డి మాట్లాడుతూ, మ్యాట్‌ల్యాబ్ సాఫ్ట్‌వేర్ తయారీ, రక్షణ--ఏరోస్పేస్, ఆటోమోటివ్, సెమీకండక్టర్లు, బయోటెక్నాలజీ, ఫార్మా వంటి కీలక రంగాల్లో విస్తృతంగా ఉపయోగపడుతోందని వివరించారు. అలాగే జెనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ ఆధారిత ప్రాజెక్టులు ఇంజనీరింగ్ విద్యలో కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తున్నాయని తెలిపారు. సమావేశంలో పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలు, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మ్యాథ్‌వర్క్స్ ఛాలెంజ్ ప్రాజెక్టులు, క్రెడిట్ కోర్సులు, విస్తృత నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు, తొలి సంవత్సరం విద్యార్థుల కోసం ఇంజనీరింగ్ ఎక్స్‌ప్లోరేషన్ కార్యక్రమాల అమలుపై విస్తృతంగా చర్చించారు. ఈ అవార్డు బీవీఆర్ఐటీ నర్సాపూర్‌లో సాంకేతిక విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే మైలురాయిగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించే మరిన్ని వినూత్న కార్యక్రమాలను భవిష్యత్తులో చేపట్టనున్నట్లు వెల్లడించింది.

# బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై పోలీసులకు యువజన కాంగ్రెస్ ఫిర్యాదు

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూలై 21:** ఎల్బీనగర్‌లో నిర్వహించిన యువ సదస్సులో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ కార్యకర్తలు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ యువజన కాంగ్రెస్ నాయకులు మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి ఆదేశాలు, జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి చంద్రిక సూచనల మేరకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజహరుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులను కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై, అలాగే అలాంటి వ్యాఖ్యలను ప్రోత్సహిస్తున్న సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సతీష్ నాయుడు, పట్టణ ఉపాధ్యక్షుడు గడగోజు అశోక్ చారి, ప్రధాన కార్యదర్శి జాస్తి అమర్ చౌదరి, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు పొట్టేపాక వినయ్, వేములపల్లి మండల ఉపాధ్యక్షుడు చంటి, ఇమ్రాన్, హరి, కరీం, నుమాన్‌తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

**ఆత్మకూరు(ఎం),జూలై21/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో 100 శాతం ఓటరు మ్యాపింగ్ పూర్తి చేసిన బూత్ లెవల్ ఏజెంట్లు(బిఎల్ఎ ల)ను ప్రత్యేకంగా అభినందించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ సందర్భంగా బిఎల్ఎలకు ప్రోత్సాహకంగా నగదు బహుమతిని స్థానిక మండల పార్టీ కార్యాలయంలో అందజేశారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వం పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువేయాలని కార్యకర్తలకు సూచించారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, బిఎల్ఎలు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు పాల్గొన్నారు.

# బల్కంపేట ఎల్లమ్మ తల్లి ప్రత్యేక పూజా కార్యక్రమంలో దోనేపూడి రమాదేవి..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మంగళ వారం రోజు ఉదయం బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయ అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దోనేపూడి రమాదేవి పాల్గొని పూజలు నిర్వహించారు. వారితో పాటు మంజుల, పద్మశ్రీ, గాయత్రి, ఉష, ఈశ్వరి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మ వారి ఆశీస్సులు అందరి పై ఉండాలని వారు కోరుకున్నారు.

# పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**మండల అధ్యక్షుడు పాగర్తి**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం** నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ను కలసిన పారిశుధ్య కార్మికులు ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణా లో గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వారికీ కనీస వేతనం పెంచాలని కోరారు, పారిశుధ్య కార్మికులలో ఎక్కువగా దళిత గిరిజన, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారినని చాలి చాలని జీతాలతో వారు జీవితం గడుపుతున్నారని, వారికీ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు వారి డిమాండ్ల సాధన కోసం బీజేపీ నేలకొండపల్లి మండల కమిటీ ఎల్లపుడు అండగా ఉంటుందని అన్నారు, ఈ సందర్భంగా కలసిన వారిలో పారిశుధ్య కార్మికులు షేక్ రహమతుల్లా పి.బాబు జిల్లపల్లి వీరబాబు పార్టీ నాయకులు సయ్యద్ మోహినూద్దీన్ జెల్లా సురేష్ ఉన్నారు




## సిఎస్సి కంప్యూటర్ ఆపరేటర్ కుర్చీ ఖాళీ...

# ఇబ్బందుల్లో వినియోగదారులు!

**మునుగోడు (క్రైమ్ మిర్రర్):** మునుగోడు విద్యుత్ శాఖ (ఎలక్ట్రిసిటీ) కార్యాలయంలో సామాన్య ప్రజలకు తీవ్ర అవస్థలు ఎదురవుతున్నాయి. కస్టమర్ సర్వీస్ సెంటర్ లో కేటాయించిన రూమ్‌లో బోర్డు ఒక చోట ఉంటే, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేది మరొక చోట అన్నట్లుగా పరిస్థితి తయారైంది. విధుల సమయంలో కస్టమర్ సర్వీస్ సెంటర్‌లో కంప్యూటర్ ఆపరేటర్, రూట్ రైటర్ అందుబాటులో ఉండాల్సి ఉండగా.. కేవలం రూట్ రైటర్ మాత్రమే ఉంటున్నారు. సెంటర్‌కు ఎప్పుడు వెళ్లినా కంప్యూటర్ ఆపరేటర్ అందుబాటులో లేక ఖాళీ కుర్చీ మాత్రమే దర్శనమిస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొందరు అధికారుల అండ చూసుకొని ఆపరేటర్ సొంత నిర్ణయాలతో వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంటికి కొత్త విద్యుత్ మీటర్ లేదా వ్యవసాయ బావులకు కనెక్షన్ స్లక్షన్ కోసం వచ్చే సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, ముడుపులు ముట్టిన తర్వాతనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు..కస్టమర్ సర్వీస్ సెంటర్‌లోనే కంప్యూటర్ ఆపరేటర్ నిరంతరం అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్లు చేసేలా చూడాలిని,కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బైరామల్ గూడ లోని ఎస్‌వీ కాలనీ పార్కు ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,జులై 21:** ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని బైరామల్‌గూడ ఎస్‌వీ కాలనీ (శ్రీ వెంకటేశ్వర కాలనీ) పబ్లిక్ పార్కును ఆక్రమణల నుంచి రక్షించి, పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో పార్కు అభివృద్ధి కోసం సుమారు రూ.12 లక్షలు మంజూరు చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నాటించినట్లు తెలిపారు. ప్రస్తుతం పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని వెంటనే తొలగించి పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే పార్కులో అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్డు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, రెండు రోజుల్లో అధికారులను పంపించి పార్కును పరిశీలించి, ఆక్రమణలను తొలగించి కాలనీవాసులకు పార్కును అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు అమృత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బాలస్వామి, కోశాధికారి అనంత రెడ్డి, గౌరవ సలహాదారు విశ్వనాథం, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మండల కాంగ్రెస్‌కు కొత్త సారథి బొల్లారం వెంకటరెడ్డి

**చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మండల అధ్యక్షుడు**



**క్రైమ్ మిర్రర్,శంకర్‌పల్లి:** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, సంస్థాగత వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక నిర్ణయాలు తీసుకుంటూ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మండల, పట్టణ స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ చేపట్టి కొత్త నాయకత్వానికి అవకాశం కల్పించారు. ఈ నియామకాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బొల్లారం వెంకటరెడ్డిని నియమిస్తూ టీపీసీసీ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నియామకంతో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బొల్లారం వెంకటరెడ్డి మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవికి తనను ఎంపిక చేసినందుకు పార్టీ అధిష్ఠానానికి, ఎమ్మెల్యే యాదయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం బొల్లారం వెంకటరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని పటిష్ఠం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ కమిటీలను బలోపేతం చేయడంతో పాటు యువత, మహిళలు, రైతులు, కార్మికులు, సామాజిక వర్గాలన్నింటినీ పార్టీతో అనుసంధానం చేసేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలే కాంగ్రెస్‌కు నిజమైన బలం అని, ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం లభించేలా పనిచేస్తానన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. శంకర్‌పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, అందరి సూచనలు స్వీకరిస్తూ సమిష్టి నాయకత్వంతో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బొల్లారం వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నాయకత్వంలో శంకర్‌పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మడపతి చంద్రమౌళికి ఘన అభినందనలు

**నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించిన కాంగ్రెస్ నాయకులు**



**క్రైమ్ మిర్రర్,శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన మడపతి చంద్రమౌళిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మడపతి చంద్రమౌళికి పార్టీ పట్ల ఉన్న అంకితభావం, కార్యకర్తలతో ఉన్న సాన్నిహిత్యం, ప్రజా సమస్యలపై స్పందించే తీరును గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించిందన్నారు. ఆయన నాయకత్వంలో శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మడపతి చంద్రమౌళి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ సమిష్టిగా పనిచేస్తానన్నారు. మున్సిపల్ పరిధిలో పార్టీని గ్రామాలు, వార్డుల స్థాయిలో మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తతో కలిసి ముందుకు సాగుతూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ గణేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, శ్రీకాంత్ ముదిరాజ్, ఎంసీఎం యువసేన సభ్యులు జంగం బిక్షపతి, మహేష్, మడపతి మణికంఠ, చాకలి రాజు, జంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కడమ్ ముఖేష్ గారి సహకారంతో,పేద చిన్నారులకు అల్పాహారం పంపిణీ

**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,జులై 21:** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో, మహబూబ్‌నగర్‌కు చెందిన సామాజిక సేవకులు శ్రీ కడం ముకేష్ గారి సహకారంతో మంగళవారం పేద పిల్లల పాఠశాలలో అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 270 మంది చిన్నారులకు పోషకాహారంతో కూడిన అల్పాహారాన్ని అందజేశారు. విద్యార్థులు ఆనందంగా అల్పాహారం స్వీకరించి, తమకు సహకారం అందించిన శ్రీ కడం ముకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్ గారితో పాటు సమితి పదాధికారులు, సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, కుటుంబ సభ్యుల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, పుణ్యతిథులు లేదా ఇతర శుభ సందర్భాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలనుకునే దాతలు కృష్ణ గోపాల్ సేవా సమితిని సంప్రదించాలని కోరారు. సంప్రదించవలసిన నంబర్: 81068 76999.



# ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు

**పాలకీడు నూతన పోలీస్ స్టేషన్ భవనం పరిశీలించిన సీఐ**

**రెండు ఎకరాల విస్తీర్ణం, రూ.2.38 కోట్ల అంచనా వ్యయం**

**మండల ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు శుభపరిణామం**

**సీఐ చరమందరాజు**



**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్(పాలకీడు):** రెండు ఎకరాల విస్తీర్ణంలో, రూ.2.38 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన నూతన పోలీస్ స్టేషన్ భవనంతో పాలకీడు మండల ప్రజల సుదీర్ఘకాల నిరీక్షణ ఫలించబోతోందనీ,ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు ఉంటాయని హుజూర్ నగర్ సీఐ చరమందరాజు అన్నారు.నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సంబంధించి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు స్థానిక ఎస్ఐ కోటేష్ తో కలిసి పోలీస్ స్టేషన్ కొరకు ప్రతిపాదిత స్థలాన్ని, భవన డిజైన్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక వసతులతో, విశాలమైన రెండు ఎకరాల ప్రాంగణంలో నిర్మించబోయే ఈ నూతన పోలీస్ స్టేషన్ భవనం అందుబాటులోకి వస్తే మండలంలో పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతలు మరింత మెరుగ్గా అమలు జరుగుతాయని, ఈ అక్టోబర్ నెలలో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం జరిపేలా ప్రణాళికా సిద్ధం చేసినట్టు తెలిపారు.

# ప్రతి పౌరుడు మొక్కలు నాటాలి

**మంత్రి సీతక్క పిలుపుతో మొక్కలు నాటిన సాంబశివరెడ్డి.**



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ఇంట్లో జరిగే పలు శుభకార్యాలకు గుర్తుగా ప్రతి పౌరుడు మొక్కలు నాటి పర్యావరణానికి పాటుపడాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మంగళవారం సాంబశివరెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ కార్యాలయ ప్రాంగణంలో తన కార్యాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.అనంతరం కుటుంబ సమేతంగా మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క "మొక్కలు నాటండి మొక్కులు చెల్లించుకోండి" అని ఇచ్చిన పిలుపుతో తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటినట్లు ఆయన తెలిపారు. పచ్చని చెట్లు అంతరించిపోయి ప్రకృతి ప్రమాదంలోకి నెట్టివేయబడి "ఎల్ నినో" వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని వాటి పరిష్కారం దిశగా మొక్కలు నాటి చెట్లుగా పెంచి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అన్నారు. అనంతరం వికాస్ ఫర్టిలైజర్స్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూసారాన్ని పెంచే "వర్షాకాలం వరాలు" అనే పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జెడ్డి పూర్ణ ప్రసాద్, షేక్ పాషా, చెట్టుపల్లి తిరుపతిరావు,డేగల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో కోతులు, వీధికుక్కల సమస్యపై బీఆర్ఎస్ ధర్నా

**గాయపడిన బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్.**



**చిట్యాల, జూలై 21:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో కోతులు, వీధికుక్కల బెడద రోజురోజుకూ తీవ్రరూపం దాల్చిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కోతులు, కుక్కల దాడులతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీలు, ప్రధాన వీధుల్లో కోతులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. అలాగే వీధికుక్కల సంఖ్య కూడా గణనీయంగా పెరగడంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొన్నదన్నారు. ఇప్పటికే వందలాది మంది కోతులు, వీధికుక్కల దాడుల్లో గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందిన ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ లిమున్సిపల్ పాలకవర్గం సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు . కోతులను పట్టించి అటవీ ప్రాంతాలకు తరలించడం, వీధికుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కోతులు, కుక్కల దాడులకు గురైన బాధితులకు ప్రభుత్వం ఉచిత వైద్య చికిత్సతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి శాశ్వత పరిష్కారం చూపాలని, లేకపోతే ప్రజలను కలుపుకొని మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో, చిట్యాల మున్సిపాలిటీ లిసింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి ,జిట్ట బొందయ్య ,బొబ్బల శివశంకర్ రెడ్డి , లిస్థానిక 10వ వార్డు కౌన్సిలర్ నిమ్మనగోటి శ్రీనివాస్, 2వ వార్డ్ కౌన్సిలర్ ఎస్కే షబానా అజీముద్దీన్ మరియు బి ఆర్ఎస్ పార్టీ 9వ వార్డు ఇంచార్జ్ ఆగు అశోక్ యాదవ్, మారగోని రమేష్ ,ఆవుల ఆనంద్ యాదవ్ బొలుగూరి సైదులు, జిట్టా శేఖర్ పోకల రమేష్ ,ఉప్పలపల్లి నగేష్ ,సాయి రెడ్డి ప్రతాపరెడ్డి ,పోకల రాములు ,కునూర్ శంకర్ ,పాల కిష్టయ్య ,రామగిరి జనార్దన్ రావు ,రుద్రారపు కృష్ణ ,నాని మన్నను ,చేపూరి శ్రీనివాస్ ,వల్ల మల్ల యాదగిరి ,వీణ ముజ్జు ,దొంతుల నవీన్, వీణ గౌస్ , మద్దిమధు ,సిలువేరు రిశ్వంత్ ,చింతపల్లి ప్రవీణ్ ,బొడ్డు పెల్లి ఉపేందర్, అఖి ల్తులసి , పల్లె రాజేందర్ తదితులు పాల్గొనడం జరిగింది



# నిత్యం యోగ సాధన చేయాలి

**మైసూర్ యోగశాల వ్యవస్థాపకులు రమేష్ శెట్టి**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 21(క్రైమ్ మిర్రర్):** పతంజలి మహర్షి ప్రవేశపెట్టిన యోగ సాధన తో మానసిక ప్రశాంతత, శారీరక వికాసం, మోక్షం లభిస్తాయని మైసూర్ యోగశాల వ్యవస్థాపకులు అంతర్జాతీయ యోగశిక్షకులు రమేష్ శెట్టి తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండలోని అరబిందో ఆశ్రమం బ్రీత్ మౌంటెన్ రీ ట్రీట్ సెంటర్లో నిర్వహించిన ఐదు రోజుల యోగా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడారు. శిక్షణ పొందిన వారికి ధృవపత్రాలను అందజేశారు. ప్రశాంతమైన ప్రకృతిలో నిర్వహించిన ఈ యోగా శిబిరం సాధకులకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. తాను 58 దేశాలు పర్యటించి 11 వేల మందికి పతంజలి యోగాలో శిక్షణ నిచ్చినట్టు వెల్లడించారు. అరబిందో ఆశ్రమం వ్యవస్థాపకులు అరవింద్ రెడ్డి మాట్లాడుతూ, అరవింద మహర్షి మార్గంలో పయనిస్తూ ఈ ఆశ్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఇక్కడ యోగా, ధ్యానం, ఆధ్యాత్మిక, ప్రకృతికి మనిషిని దగ్గర చేసే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. యోగా శిక్షకులు అక్షయ, నిష్కల్, వర్షిని, సౌండ్ హీలింగ్ నిపుణుడు సురక్షిత్ రెడ్డి, బ్రీత్ సెంటర్ మేనేజర్ సలాం పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమంలో బిఎల్ఏ లు చురుకుగా పని చేయాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పరిధిలో మల్లాపూర్ వై ఏ ఆర్ కన్వెన్షన్ హాల్లో మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం సర్ ప్రోగ్రాం అబ్జర్వర్ గా నియమితులైన యేల్మెటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్ ప్రోగ్రాం ఇంచార్జ్ గా వచ్చిన సురేష్ రెడ్డితో కలిసి బాలాపూర్ డివిజన్ 13మంది బిఎల్ఏ లతో కలిసి సమావేశం ఏర్పరచడం జరిగింది. సర్ ప్రోగ్రాం విధివిధానాలను బిఎల్ఏ లకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఎల్ఏతోపాటు విశ్లేషించి పార్టీ పరంగా పూర్తిగా సహకరిస్తామని అండగా ఉంటామని చెప్పారు. ఇన్చార్జిగా విచ్చేసిన సురేష్ రెడ్డి మాట్లాడుతూ బిఎల్ఏ తో ఇండివిజువల్ గా మాట్లాడారు. రేపటి నుండి డోర్ టు డోర్ వెళ్లాలని చెప్పారు. బాలాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ గా నూతనంగా నియమితులైన నీరుడు శ్రీరాములుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, కార్పొరేటర్ బాలు నాయక్, శివాలయం డైరెక్టర్ పగడాల ఉమేష్, బిఎల్ఏ లు వంగేటి మధుసూదన్ రెడ్డి, గొరిగే శ్రీశైలం, రావుల లింగం, కొండా శ్రీధర్ రెడ్డి, గుండ్ల కొమురయ్య, మేకల కిరణ్, గోల్కొండ రాజు, మేకల మహేందర్, చింతపట్ల పవన్ కుమార్, గుండుజు వెంకట చారి, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, రాజు నాయక్ పార్టీ నాయకులు చింతకింది భాను, బోదాస్ రాఘవేంద్ర, తడకల నితీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# యాగ ఫలంతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరూ సుభిక్షంగా జీవించాలి

### తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రపంచ మానవాళి సుఖశాంతులు, దేశ ప్రజల ఆరోగ్యం, రైతాంగ సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ విశ్వశాంతి మహాయాగం ఎంతో పవిత్రమైనదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాభావంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉశీ దన్నారు. ఈ యాగ ఫలంతో ప్రకృతి కరుణించి సమృద్ధిగా వర్షాలు కురవాలి. ప్రతి చెరువు నిండాలి, ప్రతి పొలం పచ్చగా కళకళలాడాలి, ప్రతి రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని శ్రీనివాస్ రెడ్డి దైవాన్ని వేడుకున్నారు.రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. భారతీయ సంస్కృతి ప్రపంచానికి శాంతి, సామరస్యాన్ని బోధించింది. అలాంటి గొప్ప సంప్రదాయాన్ని కొనసాగిస్తూ నిర్వహిస్తున్న ఈ మహాయాగం విజయవంతం కావాలని, ప్రపంచ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం కల్వకుర్తిలో జరుగుతున్న అయుత చండీయాగంలో ఆయన పాల్గొన్నారు. కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ఆదిత్య స్వరూపానంద స్వామి ప్రపంచ మానవాళి సుఖశాంతులు, దేశంలో సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా జీవించాలని సంకల్పంతో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్ర 91వ విశ్వశాంతి మహాయాగం ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ మైదానంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆయుత చండీ -- అతిరుద్ర మహాయాగం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజస్తంభ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం యాగశాలను సందర్శించి వేదపండితుల నుంచి ఆశీర్వాదం పొందారు. వర్షాభావం తొలగి రైతు ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలి ఈ సందర్భంగా గోలి శ్రీనివాసరెడ్డిఅన్నారు. ప్రస్తుతం రాష్ట్రంతో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు రైతులను తీవ్రంగా కలవరపెడుతున్నాయని అన్నారు. రైతు పండించిన పంట దేశానికి అన్నం పెడుతుందని, అలాంటి రైతు ఇబ్బందుల్లో ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. ప్రతి రైతు కుటుంబంలో సంతోషం, ప్రతి ఇంటిలో సిరిసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఆయన అన్నారు.ప్రపంచ శాంతికి భారతీయ సంస్కృతి దిక్సూచి భారతీయ సనాతన ధర్మంలో యాగాలు, యజ్ఞాలకు విశిష్ట స్థానం ఉందని గోలి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రపంచ శాంతి, ప్రకృతి సమతుల్యత, మానవాళి సంక్షేమం కోసం నిర్వహించే ఇటువంటి మహాయాగాలు సమాజానికి సానుకూల శక్తిని అందిస్తాయని పేర్కొన్నారు. మత, కుల భేదాలకు అతీతంగా ప్రజలంతా ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని శాంతి, సామరస్యాల కోసం ప్రార్థించడం అభినందనీయమని అన్నారు.



**ఆగస్టు 3 వరకు యాగాలు**

ఈ సందర్భంగా శ్రీశ్రీ కృష్ణ చైతన్య పరిశుద్ధానంద స్వామి మాట్లాడుతూ విశ్వశాంతి, లోకకల్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగం ఫలితం ప్రపంచ ప్రజలందరికీ అందుతుందని తెలిపారు. ఆగస్టు 3 వరకు వివిధ హోమాలు, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.

**అంగరంగ వైభవంగా యాగ మహోత్సవం**

యాగ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా కొనసాగింది. మంగళవారం శ్రీ ఆంజనేయ మన్యు పాశుపత హోమం, చండీ హోమం, నవగ్రహ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అభయాంజనేయ స్వామివారికి లక్ష తమలపాకుల అర్చన, సింధూర అర్చన ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణాలు భక్తిశ్రద్ధలతో సాగగా, రాత్రి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. సుమారు 1,500 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. మహిళలు, యువత, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగ

**కార్యక్రమాలను విజయవంతం చేశారు.**

ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్‌బాబు, బీచని బాలకృష్ణ, పోలా సురేందర్, మదన మురళి,జూలూరు ప్రకాష్, రాజేందర్, కల్మిచర్ల గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు వట్టెపు బాలయ్య,సింగం విజయ్ గౌడ్,మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు నాగులు నాయక్, మార్చర్ల సర్పంచ్ కృష్ణ రెడ్డి,వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు కిషోర్,పాండు,నరేష్,రమేష్,ప్రవీణ్, గణేష్,బాలరాజ్,తిరుపతి రెడ్డి,శంకర్,అశోక్,వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వేదపండితులు, మహిళా భక్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలో గల పాఠశాలల్లో రాష్ట్రోపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రమేష్ కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన 6 డి ఏ ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని పి. ఆర్. సి ని తక్షణమే ప్రకటించాలని కోరారు. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేయాలని ఓ పి ఎస్ ను అమలుపరచాలని కోరారు. జిపిఎఫ్, మెడికల్ రీయంబర్స్మెంట్, సరెండర్ లీవ్ పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్థిక కార్యదర్శి హనుమంత్ రెడ్డి బిజినపల్లి మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేఖర్ వెంకటస్వామి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## కల్హేర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి

### అధిక వేగమే ప్రమాదానికి కారణమా?..

### దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్పీ ఆదేశం



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 21:** సంగారెడ్డి జిల్లా కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారి--161 పై సోమవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా దెగ్లూర్‌కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు స్కార్పియో వాహనంలో హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్తుండగా, డ్రైవర్ అదుపు తప్పడంతో వాహనం డివైడర్‌ను ఢీకొట్టి సర్వీస్ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మహమ్మద్ షామీన్ బేగం (50), మహమ్మద్ అనాబియా తస్కీం (4) ఘటన స్థలంలోనే మృతి చెందగా, మహమ్మద్ నదీమ్ (32) ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మహమ్మద్ నవీద్ (28) సంగారెడ్డిలోని వెల్‌నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ పరితోష్ పంకజ్ రోడ్డు పరిస్థితులు, వాహనం వేగం తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను గుర్తించాలని ఆదేశించారు. గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ ఘటనపై కల్హేర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొంటూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పరిమిత వేగంతో ప్రయాణించాలని, దూర ప్రయాణాలకు ముందు తగిన విశ్రాంతి తీసుకుని అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు.

## 46వ డివిజన్‌లో సర్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన ఆర్‌జేసీ కృష్ణ గారు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం:** 46వ డివిజన్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు 3 టౌన్ ఇన్‌చార్జ్ ఆర్‌జేసీ కృష్ణ గారు సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని 198 పోలింగ్ బూత్‌ల పరిస్థితిని పరిశీలించి అక్కడి ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌జేసీ కృష్ణ గారు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు ఓటు ప్రాముఖ్యత ఓటు విలువను ప్రజలకు వివరించి, ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు సర్ ప్రక్రియలో ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కనకం భద్రయ్య, డివిజన్ అధ్యక్షులు బొల్లేపల్లి విజయ్ కార్యదర్శి గోదుమల శ్రీనివాస్ బొడ్డుపల్లి వెంకన్న వేముల సత్యనారాయణ కంపాటి వెంకన్న, నరసింహారావు ముసలయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

